మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | 4 పేజీలు

గురువారం 10, అక్టోబరు 2024



గజ వాహనంపై శ్రీ మలయప్ప కనువిందు

వాహన సేవలో ప్రత్యేక ఆకర్షణగా లక్ష్మీ-మహా లక్ష్మి-పద్మజ-పద్మావతి గజాలు

తిరుమల,అక్టోబరు 09,మనం న్యూస్:శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజు బుధవారం రాత్రి 7 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు గజవాహనంపై దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో దర్శించుకున్నారు.

గజ వాహనం %-% కర్మ విముక్తి

నిద్ర లేవగానే ఐశ్వర్యానికి ప్రతీక అయిన ఏనుగును దర్శించడం వల్ల భోగభాగ్యాలు అభివృద్ధి అవుతాయి. మంగళకరమైన గజరాజుకు అతిశయమైన మంగళత్వం కలిగించేందుకు శ్రీవారు ఆరో రోజు తన సార్వభౌమత్వాన్ని భక్తులకు తెలిపేందుకు గజవాహనంపై ఊరేగుతాడు. ఏనుగు ఓంకారానికీ, విశ్వానికీ సంకేతం. స్వామి ప్రణవరూపుడు, విశ్వాకారుడూ, విశ్వాధారుడూ కనుక గజరాజుపై ఊరేగడం ఎంతో సముచితం. ఈ ఉత్సవం మనలోని అహంకారం తొలగితే మనపై రక్షకుడుగా భగవంతుడుంటాడనే సంగతి గుర్తు చేస్తుంది.

వాహన సేవలో ప్రత్యేక ఆకర్షణగా శ్రీవారి గజాలు

శ్రీవారి ఆలయ గజాలు లక్ష్మి, మహాలక్ష్మి, పద్మజ, పద్మావతి నేతృత్వంలో మలయప్ప వాహన సేవల వైభవాన్ని పెంచింది. రంగురంగుల అలంకారాలతో గజవాహనం ముందు శరవేగంగా కదులుతూ భక్తులకు కనువిందు చేశాయి. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయ సిబ్బందికి వస్త్ర బహుమానం

తిరుమల9అక్టోబర్,మనం ప్రతినిధి: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సేవలందిస్తున్న శ్రీవారి ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు, ఇతర సిబ్బంది, పోటు సిబ్బంది, వాహనం బేరర్లు, మేళం సిబ్బందికి బుధవారం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలిసి వస్త్ర బహుమానం అందజేశారు. తిరుమల వైభవోత్సవ మండపంలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్ఓ శ్రీధర్ చేతులమీదుగా వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో సిబ్బందికి వస్త్ర బహుమానం అందిస్తున్నట్టు చెప్పారు. వారికి స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్.

తిరుపతి టౌన్,9అక్టోబర్,మనం ప్రతినిధి:ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో పండుగ వాతావరణంలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా పి డి, డిపిఓ, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, ఎంపీడీ ఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఏపీఓలు,పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజనీరింగ్ అధికారుల తో జిల్లాలో ఈ నెల 14 నుండి 20 తేది వరకు నిర్వహించే పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు నిర్వహణపై జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లా లో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఈ సంవత్సరములో చేసే అభివృద్ధి పనులకు సంబంధించి ఆ గ్రామం లో బోర్డు ఏర్పాటు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా,పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పంచాయతి సెక్రటరీలు ఉపాధి హామీ పథకం ద్వారా చేప్పట్టే పనులను పూర్తిచేయాలని, పంచాయతీ సెక్రటరీలు రెండు రోజులు ముందుగానే గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల నిర్వహణకు సంబంధించి టామ్ టామ్ వేయించాలన్నారు. భూమి పూజ చేసే వాటికి సంబంధించి పంచాయతీల్లో ప్రచారం చేయాలని, పంచాయతీ పరిధిలో చేసే అభివృద్ధి కార్యక్రమాలు, భూ పూజ వంటి కార్యక్రమాల పూర్తి వివరాలను ప్రజా ప్రతినిధులకు ముందుగానే తెలియజేయాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు.పంచాయతీరాజ్, నీటి సరఫరా శాఖల ద్వారా పంచాయతీ పఫదిలో మంజూరు చేసిన పనులను గ్రామ గ్రౌండింగ్ కు సంబంధించి పంచాయతి సెక్రటరీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ పరిధిలో ఎక్కడెక్కడ ఏఏ పనులు చేసే వాటికి సంబంధించి ఎప్పుడు పూర్తి చేస్తారన్న పూర్తి వివరాలను గ్రామ సభలో ప్రజలకు తెలియజేసే విధంగా బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ గ్రామాలలో సిసి రోడ్లు,శ్మశాన వాటికల గుర్తించిన వాటికి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి శ్రీనివాస్ ప్రసాద్,జిల్లా పంచాయతీ అధికారిణి సుశీల దేవి, మండల స్థాయి లో యం పి డి ఓ లు, పంచాయతీ సెక్రటరీ లు,ఏ పి ఓ లు,పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల ఈ ఈ లు,డి ఈలు,ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ ను కలిసిన నగరపాలక సంస్థ నూతన ఎస్.ఈ.శ్యాంసుందర్

తిరుపతి: తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ను నూతన సూపరింటెండెంట్ ఇంజినీర్ గా నియమితులైన శ్యాంసుందర్ బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్.ఈ.గా పనిచేస్తున్న మోహన్ బదిలీపై నెల్లూరు పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ.గా వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్. ఈ,శ్యాంసుందర్, బదిలీపై వెళుతున్న ఎస్.ఈ.మోహన్ ను మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డి.ఈ.లు మహేష్, రాజు, లలిత, వెంకట ప్రసాద్, రమణ, మదుకుమార్, పలువురు ఉద్యోగులు, కాంట్రాక్టర్లు ఘనంగా సన్మానించారు.

టీడీపీ లో చేరిన బీద మస్తాన్ రావు, మోపిదేవి

నెల్లూరు, మనం న్యూస్:ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మాజీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, మోపిదేవి వెంకటరమణ లు బుధవారం టీడీపీ లోకి చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మంత్రి నారాయణ, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఎమ్మెల్యే లు ఇంటూరి నాగేశ్వర రావు, కాకర్ల సురేష్, కావ్య కృష్ణా రెడ్డి, టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర లు పాల్గొన్నారు.

అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు, మనం న్యూస్ : నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా ఉత్సవాల సందర్భంగా బుధవారం అమ్మవారికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుటుంబ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్నారు . ఈసందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దంపతుల కు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు ప్రతాప్ కుమార్ రెడ్డి

కావలి, మనం న్యూస్, అక్టోబరు 09: కావలి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో జరిగిన శుభ కార్యాలు, అశుభ కార్యక్రమాల్లో కావలి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బుధవారం సుడిగాలి పర్యటన చేపట్టి సందర్శించి పాల్గొన్నారు. కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు అన్నెం వెంకట్రామిరెడ్డి కుమారుని వివాహం కొండ బిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు జరిగింది. సందర్భంగా మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామ వైయస్సార్సీపి నాయకులు కాకు శ్రీనయ్య ఇటీవల అనారోగ్యం కారణంగా హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి నివాసము నందు విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. కావలి పట్టణం 25 వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు సూరం భాస్కర్ రెడ్డి కుమారుని వివాహం ఇటీవల జరిగిన సందర్భంగా వారి నివాసమునకు వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వెంట వైఎస్ఆర్సిపి పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు. దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కావలి పట్టణం బృందావన హౌసింగ్ కాలనీలోని శ్రీవెంకటేశ్వర స్వామి వారిని కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అంద జేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. అలాగే ఒంగోలు మాజీ పార్లమెంటు సభ్యురాలు మరియు కావలి మాజీ శాసన సభ్యురాలు దివంగత మాగుంట పార్వతమ్మ ఉత్తరక్రియలు కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మరియు కావలి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. అల్లూరు మండలం బీరంగుంట వైఎస్ఆర్సిపి నాయకులు గరిక నరసింహారావు సతీమణి ఇటీవల మరణించినందున బీరంగుంటలోని వారి నివాసమునకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని కావలి నియోజక వర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట అల్లూరు మండల వైఎస్సార్సీపి నాయకులు ఉన్నారు. అల్లూరు మండలం నార్త్ మోపూరు వైఎస్ఆర్సిపి నాయకులు కేతిరెడ్డి కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించారు. వారి వెంట వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

గుండె జబ్బుల పట్ల నిర్లక్ష్యం వద్దు

అవగాహన, అప్రమత్తత అవసరం

నారాయణ హృదయాలయ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్ బాబు

మదనపల్లి అక్టోబర్ 9మనం న్యూస్ : ప్రాణాంతకమైన గుండె జబ్బుల పట్ల ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దని, అవగాహన – అప్రమత్తతలతో ఉంటే గుండె జబ్బుల భారీ నుండి సులభంగా బయటపడొచ్చునని "నారాయణ హృదయాలయ"కు చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మంజునాథ్ బాబు స్పష్టం చేశారు. బుధవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు నారాయణ హృదయాలయ వారు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ మంజునాథ్ బాబు, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) వ్యవస్థాపకుడు పి.టి.యం.శివప్రసాద్ తోకలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ మంజునాథ్ బాబు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో మనిషి శారీరక శ్రమకు దూరమై, తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనౌతున్నాడని, నిద్రలేమి సమస్య కూడా అధికమైందని, తత్కారణంగా గుండె సంబంధిత వ్యాధుల బారిన పడేవారి సంఖ్య విపరీతంగా పెరుగుతోందని చెప్పారు. ఉమ్మడి చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో బాస్ సంస్థతో కలిసి ఇప్పటివరకూ 19 ఉచిత గుండె వైద్య శిబిరాలు నిర్వహించామని, ఈ శిబిరాలకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి గుండె పరీక్షలు చేయించుకుంటున్నారని, ప్రతీ శిభిరంలో 10 నుంచి 15 శాతం మందికి గుండె జబ్బులు ఉన్నట్లు నిర్ధారణ అవుతోందని చెప్పారు. బాస్ నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిభిరాల్లో ఇప్పటివరకూ ఐదువేల మందికి పైగా స్క్రీనింగ్ చేశామని, ఇందులో 700 మందికి గుండె జబ్బులున్నట్లు గుర్తించామని, వీరిలో 526 మందికి కోలార్ లోని నారాయణ హార్ట్ సెంటర్ నందు ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా శస్త్ర చికిత్సలు చేశామని చెప్పారు.

గుండె జబ్బులను మూడు రకాలుగా గుర్తించడం జరుగుతుందని, ఇందులో గుండె వాల్వ్స్ డిసీజ్, రక్తనాలాల్లో ప్రాబ్లెమ్స్, చిన్న పిల్లలకు గుండెలో రంధ్రాలు వంటివి ఉన్నాయని చెప్పారు. వీటిలో ఒకటి జనటికల్ గా వస్తే, మరో రెండు ఫుడ్ అండ్ లైఫ్ స్టైల్ వల్ల వస్తాయని చెప్పారు. మంచి జీవన విధానం అవలభించడం ద్వారా గుండె జబ్బులు రాకుండా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. స్మోక్, ఆల్కహాల్, డ్రగ్స్ వంటి వాటిని పూర్తిగా మానేయడం, జింక్ ఫుడ్స్ కు దూరంగా ఉండడం, ఆయిల్, నాన్ వెజ్ తగ్గించడం ద్వారా చెడు కొలస్ట్రాల్ పెరగకుండా కంట్రోల్ చేయవచ్చునని తెలిపారు. నడక, వ్యాయామం తదితర శరీరక శ్రమల ద్వారా షుగర్, బీపి కంట్రోల్ చేసుకోవచ్చునన్నారు. ఇలా చేస్తే గుండె జబ్బులను చాలా వరకూ కంట్రోల్ చేయవచ్చునని తెలిపారు. గుండె జబ్బులకు శస్త్ర చికిత్స చేయించుకున్న వారు నిర్లక్ష్యం చేయకుండా రివ్యూలకు ఖచ్చితంగా వెళ్లాలని, మందులు వాడకం ఆపకూడదని చెప్పారు. గ్యాస్ట్రిక్, హార్ట్ పెయిన్ ఒకేలా ఉంటాయని, అలాంటి పెయిన్ వచ్చినప్పుడు ఖచ్చితంగా గుండె వైద్య నిపుణుల వద్దకు వెళ్లాలని చెప్పారు. 35 సంవత్సరాలు దాటిన ప్రతీ ఒక్కరూ ఏడాదికి ఒక్కసారైనా ఈసీజీ, 2డి ఎకో, కొలస్ట్రాల్, బీపి, షుగర్ తదితర గుండె సంబంధిత పరీక్షలు చేయించుకుని గుండె పనితీరును తెలుసుకుంటూ ఉండాలని చెప్పారు.

ఈసమావేశంలో బాస్ నేత పి.టి.యం. శివప్రసాద్ తోపాటు నారాయణ హృదయాలయ వైద్య శిభిరాల ఇంచార్జి నరేష్, ఎకో టెక్నిషన్ మనోజ్ తోపాటు బాస్ ప్రతినిధులు సొన్నికంటి రెడ్డెప్ప, బురుజు రెడ్డిప్రసాద్, తలారి కృష్ణ, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో సి.యం.సి నూతన వైద్య కళాశాల ఏర్పాటు

గుడిపాల: ఆగస్టు 9 మనం న్యూస్: క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ వెల్లూరు చిత్తూరు క్యాంపస్లో కొత్త మెడికల్ కాలేజీ మరియు టీచింగ్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తున్నట్లు అజీమ్ ప్రేమ్ ఫౌండేషన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనురాగ్ బెహర్, సిఎంసి వెల్లూరు డైరెక్టర్ డాక్టర్ విక్రమ్ మాథ్యూస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా వెనుకబడిన వారికి విలువ ఆధారిత ఆరోగ్య సంరక్షణ మరియు వైద్యవిద్యను అందించడానికి, అజీమ్ ప్రేమజీ ఫౌండేషన్తో భాగస్వామ్య ఒప్పందాన్ని ప్రకటించారు. ఈ ఒప్పందంలో భాగంగా, మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడానికి మరియు ఇప్పటికే ఉన్న 120 పడకల ఆసుపత్రిని 402 పడకలతో బోధనాసుపత్రిగా ఆ క్రీడ్ చేయడానికి అజీమ్ ప్రేమ్జి ఫౌండేషన్ సిఎంపి వెల్లూరుకు రూ.500 కోట్ల గ్రాంట్ను మంజూరు చేసిందన్నారు.

ఈ గ్రాంట్ వైద్య విద్యలో అగ్రగామిగా ఉన్న సీ.ఎం.సి వెల్లూరు ఎ ా రి ఎం.బి.బిఎస్ విద్య యొక్క విలక్షణమైన అంశాలను విస్తరించడానికి వ ు రి య ు ు భ ా ర త ీ య ు ు ఆరోగ్య సంరక్షణ ర ం గ ం లో విస్తరిస్తున్న అసమానతలను పరిష్కరించడానికి ప్రాథమిక మరియు ద్వితీయ ఆరోగ్య సంరక్షణ యొక్క క్రమశిక్షణ పై దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుందన్నారు.

"చిత్తూరు క్యాంపస్ లోని కొత్త మెడికల్ కాలేజీ మరియు టీచింగ్ హాస్పిటల్ దైన దేశం యొక్క అర్థిని సామాజిక వనరుల పరిమితులకు సున్నితమైన వైద్య విద్య, ఆరోగ్య సంరక్షణ, పరిశోధన మరియు ఔట్రీచ్ యొక్క ప్రతిరూప నమూనాను అందించాలనేది మా కల అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.సి వెల్లూరు ప్రిన్సిపాల్ డాక్టర్ సోలమన్ సతీష్ కుమార్ ల తో పాటు పలువురు సీ.ఎం.సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కుప్పం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమం

ప్రత్యేక అధికారి వికాస్ మర్మత్

కుప్పం అక్టోబర్9 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గ సంబంధించి 17 డివిజినల్ స్థాయి అధికారులను ప్రభుత్వం నియమించిందని కుప్పం అభివృద్ధి కి సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపుతున్నారని కడ ప్రత్యేక అధికారి వికాస్ మర్మాత్ అన్నారు.కుప్పంలో గత వందరోజులుగా జరిగిన అభివృద్ధిపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ రాష్ట్రం లో కుప్పం ని సీఎం చంద్రబాబు ప్రయోగశాల గా ఎంచుకున్నారని అన్నారు. ప్రతి ఒక్క ఇంటికి కుళాయి ఇచ్చేందుకు సర్వే నిర్వహిస్తున్నామని, హౌసింగ్ పై కూడా సర్వే నిర్వహిస్తున్నామని తొందరలోనే ఈ రెండు కార్యక్రమాలు పూర్తిచేస్తామని అన్నారుకుప్పం ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు చాలామంది ముందుకు వస్తున్నారని అలాంటివారికి ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు సీఎం హామీ ఇచ్చారని అన్నారు. ఇప్పటికే మూడు ప్రాజెక్టలకు ఎం ఓ యూ చేసుకున్నామని అన్నారు. బెంగళూరు వెళ్లే ప్రతి ఒక్కరు కుప్పంలోనే పనిచేసుకునేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు. వారంలో రెండురోజులు కడ ప్రత్యేక అధికారితో పాటు జిల్లా కలెక్టర్ కూడా అర్జీలు తీసుకుంటు అప్పటికప్పుడే సమస్యలు పరిష్కరిస్తున్నామని అన్నారు. ప్రతి పంచాయితీలో ప్రజా ధర్బార్ నిర్వహిస్తామని ఆగ్రామ పంచాయతీ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తామని చెప్పారు. టూరిజం డెవలప్మెంట్ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.

ప్రజల మన్ననలను పొందేలా సేవలందిద్దాం

క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్

మండల అభివృద్ధికి మహర్దశను కల్పిద్దాం

ఎంపీడీవో గిడ్డయ్యను సన్మానించిన కూటమి శ్రేణులు

చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 9మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అందదండలతో ప్రజల మన్ననలను పొందేలా సేవలు అందిద్దామని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ అన్నారు. బుధవారం క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో గిడ్డయ్యకు శాలువాలను కప్పి,పుష్ప గుచ్చాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందని ద్రాక్ష పళ్ళు గానే మిగిలాయన్నారు. 30 సంవత్సరాలుగా చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభివృద్ధి, సంక్షేమ స్థితిగతులు దయనీయంగానే ఉండేదన్నారు. కానీ ఇప్పుడు చంద్రగిరి చరిత్రను తిరగరాసేలా విజయాన్ని సొంతం చేసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండల అభివృద్ధికి మహర్దశని కల్పించేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అందుకోసం ప్రణాళికలను సిద్ధం చేయాలని కోరారు. వైస్ ఎంపీపీ సునీత దామోదరం మాట్లాడుతూ అర్హతను ప్రామాణికంగా తీసుకొని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేయాలని కోరారు. పల్లె సీమలు అభివృద్ధి చెందేలా మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ అందరి సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేద్దామన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ మోహన్ రెడ్డి, సర్పంచ్ నాగ చెంగమ నాయుడు,లోకనాథ్ చిట్టిబాబు నాయుడు, సురేష్ నాయుడు, జయచంద్రనాయుడు, బెల్లంకొండ రమణ, నాగిరెడ్డి మణికంఠ రెడ్డి, అల్తాఫ్ రఫీ రామకృష్ణ రెడ్డి, పాల కృష్ణయ్య రెడ్డప్ప కిషోర్ మల్లికార్జున, వెంకీ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి లో పథకాలు సాధించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.

తిరుపతిటౌన్, అక్టోబరు 09,మనం ప్రతినిధి : రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో పథకాలు సాదించిన బాల బాలికలను అభినందిస్తూ జాతీయ స్థాయిలో పథకాలు సాధించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వ ర్ పేర్కొన్నారు.

బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఈ నెల 3 నుండి 5 వరకు కృష్ణ జిల్లా,నన్ను లో నిర్వహించిన 68 వ రాష్ట్ర స్థాయి కుస్తి పోటీలలో విజేతలైన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో నే కాకుండా జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలలో రాణించాలని, కుస్తీ పోటీలలో విజేతల బాలబాలికలకు వారు సాధించిన మెడల్స్ ను,మేమంటోలను అందజేసి వారి అభినందించి బాల బాలికలతో గ్రూప్ ఫొటో దిగారు.జిల్లా క్రడా అభివృద్ధి అధికారి సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 5 వరకు కృష్ణ జిల్లా, నున్న లో నిర్వహించిన 68 వ రాష్ట్ర స్థాయి కుస్తి పోటీలలో జిల్లా నుండి అండర్ 14 సం, అండర్ 17 సం, అండర్ 19 విభాగాలలో బాల బాలికలు పాల్గొని, 24 బంగారు,19 వెండి,19 కాంచ పథకాలు సాధించారని,రాష్ట్ర స్థాయి లో అండర్ 17 మరియు అండర్ 19 బాలురు మరియు ,అండర్ 14,అండర్ 19 బాలికలు ఓవర్ అల్ ఛాంపిన్ గా నిలిచారు.వీరి లో 24 మంది బాల బాలికల ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి లో నిర్వహించే పోటీలకు అర్హత సాధించారు.ఈ నెల 23 నుండి 27 వరకు మెరిట్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించే ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు అర్హత సాదించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి శేఖర్,కుస్తీ కోచ్ ఉదయ్, డి ఎస్ ఏ కోచ్ లు సుమతి,వినోద్,మహజీజ్,ప్రేమనాద్,కుస్తీ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కర్లగట్ట చిన్నారి దొడ్డి గ్రామాల్లో పాలం పిలుస్తోంది కార్యక్రమం

శాంతిపురం అక్టోబర్ 9 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం శాంతిపురం మండల పరిధిలోని కర్లగట్ట,చిన్నారి దొడ్డి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పంటల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని,పురుగుమందుల వినియోగం తగ్గించాలని సూచించారు.వ్యవసాయ అనుబంధ రంగాలలో తీసుకోవలసిన మెలకువలు,యాజమాన్యం పద్ధతుల గురించి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి ఉద్యాన శాఖలో వివిధ పంటలు లో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు,మరియు ఉద్యాన శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు.అనంతరం కర్లగట్ట గ్రామంలో రైతు మునెప్ప క్షేత్రంలోని ఫారం పాండు (నీటిగుంట) ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఉద్యాన అధికారి వింధ్య,వ్యవసాయ సహాయకులు నరసింహులు, వినయ్ కుమార్, ఉద్యాన సహాయకులు మనోజకుమార్ రైతులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నంగారికి ఘనంగా సన్మానించినకార్యక్రమం

కుప్పం నియోజకవర్గ పరిశీలకులు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా

కుప్పం అక్టోబర్ 9 మనం న్యూస్: ఆంధ్ర రాష్ట్రముఖ్యమంత్రివర్యులు కుప్పం ముద్దుబిడ్డ మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి యొక్క ఆశీస్సులతో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ గా నియమింపబడ్డ పి ఎస్ మునిరత్నం కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్బాషా ఘనంగా సత్కరించారు 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితం కలిగిన నాయకుడు మచ్చలేని నాయకుడు మునిరత్నం అని గాజుల ఖాదర్ బాషా కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మరియు సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి .. కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్ డాక్టర్ సురేష్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ పాల్గొన్నారు

విజయదశమి పర్వదినం సందర్భంగా ఓ.పి మరియు ఓ.టి. లకు సెలవు

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) విజయదశమి పండుగ సందర్భంగా 12.10.20224వ తేది (శనివారం) రోజున ఓ.పి. మరియు ఓ.టి.లకు సెలవు దినంగా ప్రకటించినారు. స్విమ్స్ అత్యవసర విభాగవు (క్యాజువాలిటీ) సేవలు యదాతథంగా కొనసాగుతాయని స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ గారు ఒక ప్రకటనలో తెలియచేశారు. ప్రజలకు, పేషంట్లకు తెలియచేయడం కోసం పత్రికల వారు తమ యొక్క ప్రధాన సంచిక యందు తప్పక ప్రచురించవలసిందిగా కోరుచున్నాము.

ఉచిత కంటి వైద్య శిబిరము

వాల్మీకిపురం, మనం న్యూస్, 9 అక్టోబర్ : వాల్మీకిపురం మండలం చింతపర్తి కి చెందిన శ్రీ అవ్వగారి వెంకట్రమణారెడ్డి గారి ధర్మపత్ని అవ్వగారి క్రిష్ణమ్మగారి 5వ సం? వర్ధంతి సందర్భముగా బుధవారము చింతపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు గ్రామ పంచాయతి సర్పంచ్ ఎ. మహిత శేషాద్రిరెడ్డి గారి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి, తిరుపతి (అరవింద్ హాస్పిటల్ మధురై వారి శాఖ) అన్నమయ్య జిల్లా అంధత్వ నివారణశాఖ వారి సహకారం ఉచిత కంటి వైద్య శిబిరము నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తంగా 156 మంది ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరం ఉన్నవాళ్ళకి కళ్లద్దాలు కూడా పంపిణీ చేసారు. ఇదేరోజు రోజు ఉచిత కంటి శస్త్ర చికిత్సకి ఎంపికైన 46 మందిని తిరుపతి అరవింద్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లెదురు. ఈ కార్యక్రమం లో అవ్వగారి వెంకటరమణ, సర్పంచ్ మహితా శేషాద్రి రెడ్డి, ద్వారకానాథ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గోపి, షఫీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యోగాసన పోటీల్లో బంగారు పతకం సాధించిన మాస్టర్ ఆయలం సుజాత

శ్రీకాళహస్తి, అక్టోబర్ 09,మనం న్యూస్. ఏపీ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ఆధ్వర్యంలో కర్నూల్ లోనిర్వహించిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో శ్రీకాళహస్తి కి చెందిన శ్రీ శివ సాయి యోగ సెంటర్ మాస్టర్ ఆయలం సుజాత ప్రధమ స్థానం సాధించారు.ఈమె త్వరలో జరగబోయే జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి పట్నంలోని వారి ఇన్స్టిట్యూట్ విద్యార్థులు, ప్రముఖులు అభినందించారు.

బాల్ బ్యాడ్మింటన్ జాతీయ పోటీలకుఎంపికైన ఉమ

శ్రీకాళహస్తి, అక్టోబర్ 09,మనం న్యూస్. జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం తరపున పాల్గొనే జట్టులో శ్రీకాళహస్తికి చెందిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని చోటు దక్కించుకుంది. విశాఖ జిల్లా వనపర్తి వేదికగా ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన అంతర్ జిల్లాల జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో బీ కామ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న పసుపులేటి ఉమ విశేష ప్రతిభ కనబరిచింది. ఈ క్రమంలో ఆమె జాతీయ స్థాయిలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఉమను ప్రిన్సిపాల్ రాజశేఖర్, పీడీ నరసింహా రావు, కోచ్ స్వప్న, జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

నేడే ఘనంగా ఎన్ పీ ప్రిథ్వి జన్మదిన వేడుకలు.

బంగారుపాళ్యంఅక్టోబర్ 9. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మండల టిడిపి అధ్యక్షులు భాస్కర హోటల్ అధినేత ఎన్ పీ జయప్రకాష్ నాయుడు కుమారుడు నలగాంపల్లి గ్రామానికి చెందిన ఎన్ పీ ప్రిథ్వి జన్మదిన వేడుకలు బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించబడునని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బుస్సా జనార్దన్ గౌడ్ తెలిపారు. మండల టిడిపి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు పార్టీ నాయకులు కార్యకర్తలు చేరుకోవాలని, అనంతరం కేక్ కటింగ్, మొగిలీశ్వర దేవాలయంలో పూజలు అనంతరం, మొగిలి నుండి బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించబడునని, తదుపరి మధ్యాహ్నం 12:30 గంటలకు భోజన కార్యక్రమం ఉంటుందని బుస్సా జనార్దన్ గౌడ్ తెలియజేశారు. మండలంలోని ప్రతి పంచాయతీ గ్రామాల నుండి ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తప్పక హాజరు కావాలని, మండల టిడిపి అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు కోరారు

మూలా నక్షత్రం చదువుల తల్లి సరస్వతీదేవిగా చౌడేశ్వరి అమ్మవారు



పుంగనూరు అక్టోబర్ 9 మనం న్యూస్ :దయగల తల్లి కోరిన వరాలు ఇచ్చే కల్పవల్లి ఏడు మంది అక్కచెల్లెళ్లతోపాటు చదళ్లలో కొలువుతీరిన చౌడేశ్వరి దేవి అమ్మవారు బుధవారం భక్తులకు చదువుల తల్లి సరస్వతి గా దర్శనమిచ్చారు. శ్రీ వాణి అలంకరణల సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. వివిధ రకాల పుష్పాలతో తీర్చిదిద్దారు. ఉదయం నుంచి ఋత్విక్కులు వేద పారాయణాది వైదిక హోమాలను నిర్వహించి సుగంధ ద్రవ్య తైల ఫలములతో అభిషేకించారు. ఈ సందర్భంగా గ్రామానికి, పరిసరాలకు చెందిన వందలాది కుటుంబాల వారు విద్యార్థులు తమ పిల్లలతో శ్రీ సరస్వతి అమ్మవారి కటాక్ష పూజ ప్రార్థనలో పాల్గొన్న. డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులచే ఓమత్ర విద్య సమర్పణ పరిపూర్ణ హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చదువులు చక్కగా రావాలంటే చదువుల తల్లి శ్రీ శారదా మాత కటాక్షం కలగాలని పిల్లలకు చిన్నతనం నుంచి ఆలయాల సందర్శన చేయించాలని, పండుగను ప్రాముఖ్యత వివరిస్తూ ప్రతి పండుగకు పిల్లలతో పాటు తప్పకుండా ఆలయాలకు వెళ్లి తీరాలని కోరారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి ఎన్ శివకుమార్ రెడ్డి, సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద విధాన వితరణ సేవలు జరిగాయి.

సరస్వతి దేవి అలంకరణ లో దర్శనమిచ్చిన కాళికాదేవి

శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 09,మనం న్యూస్. మండలం లోని వేడ%శీ% గ్రామం లో వెలసిన శ్రీ దక్షిణ కాళిమాత బుధవారం సరస్వతి దేవి అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు.దేవి నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా అమ్మవారికి సరస్వతి దేవి అలంకరణ చేశారు.

మోత కూలీలకుపంచెలు వితరణ

శ్రీకాళహస్తి, అక్టోబర్,09,మనం న్యూస్.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో నిత్యం జరుగుతున్న ఉత్సవాల మోత కూలీలకుబుధవారం పంచె, కండువా లను వితరణ చేశారు.నాయుడుపేట రాఘవేంద్ర గ్రూప్ చెన్నై అండ్ వేస్తా కనమర్లపూడి సుబ్రమణి-సురేష్ కుటుంబ సభ్యులు సుమారు 50 మంది మోత కూలీలకు కండువా విరాళంగా దేవస్థానం ఏఈఓ లోకేష్ రెడ్డికి అందజేశారు. %బాని% 4,నూతన వస్త్రాలను ఏ ఈ ఓ కి అందజేస్తున్న సుబ్రహ్మణ్యం.

ముక్కంటి సన్నిధిలో బొమ్మల కొలు వు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 09,మనం న్యూస్.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం లో దేవి నవరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఏడువ రోజు బొమ్మల కొలువుఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ కాళరాత్రి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులు దర్శనమిచ్చారు.

శ్రీ సరస్వతి దేవి అలంకరణతో వజ్రాలపురం బోయకొండ గంగమ్మ.

బంగారు పాళ్యం అక్టోబర్ 9. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం వజ్రాలపురం బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం 7వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఉదయదారులుగా వరలక్ష్మి (మోక్షగుండం) శ్రీనివాస శర్మ (డ్రైవర్ స్వామి) తగ్గవారిపల్లె వారు అమ్మవారికి అలంకరణలు చేసి వారి కుటుంబం తరఫున మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి అన్నప్రసాదాలు చేపట్టారు. చుట్టుపక్కల వారు అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బుస్సా నాగరాజు గౌడ్, రాజేంద్ర నాయుడు శివలింగయ్య రామ్మూర్తి నాయుడు సుబ్బానాయుడు వేణుగోపాల్ నాయుడు శంకరయ్య తులసి మురళి ఆలయ మేనేజర్ మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కంత ఉదయ్ శ్రీ నల గంగమ్మ గుడి దేవస్థానం దర్శనం చేసుకున్నారు ఆలయ చైర్మన్ తీర్థ ప్రసాదాలు అందించారు

కుంబాభిషేఖం కు రావాలని గ్రామంలోని మహిళలు

శ్రీకాళహస్తి నియోజకవర్గం, అముదూరు గ్రామంలో నిర్వహించే శ్రీ. శ్రీ. శ్రీ. అంకమ్మ తల్లి పోతురాజు వారి మహా కుంబాభిషేఖ మహోత్సవానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా గారు. కుంబాభిషేఖం కు రావాలని గ్రామంలోని మహిళలు ,పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం కి విచ్చేసి వినుత కోటా గారిని ఆహ్వానించడం జరిగింది.

హనుమంత వాహనంపై కోదండ రామునిగా శ్రీ మలయప్పస్వామి

తిరుమల,9అక్టోబర్,మనం ప్రతినిధి: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.హనుమంత వాహనం %-% భగవత్ భక్తి ప్రాప్తి హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది.సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్పస్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు శ్రీమతి గౌతమి, వీరబ్రహ్మం, టీటీడీ అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీవారి గరుడ సేవ విజయవంతం

టీటీడీ సిబ్బంది సమన్వయంతో భక్తులకు సంతృప్తికర దర్శనం

వచ్చే బ్రహ్మోత్సవాలకు మరింత పకడ్బందీగా ఏర్పాట్లు

నిరంతరాయంగా ఆహారం పంపిణీ చేసిన టీటీడీ క్యాటరింగ్ విభాగానికి ప్రత్యేక అభినందనలు

అధికారులతో సమావేశంలో టీటీడీ ఈఓ జె.శ్యామలరావు

తిరుమల,9అక్టోబర్,మనం ప్రతినిధి:శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ వాహన సేవను టీటీడీ అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించామని టీటీడీ ఈఓ జె.శ్యామల రావు తెలియజేశారు. అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరితో కలిసి ఆయన రాంభగిచా రెస్ట్ హౌస్ వద్ద టీటీడీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని శాఖలు బాగా పనిచేశాయని అభినందించారు. ఆరోగ్యశాఖ మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలన్నారు. గరుడ సేవకు చేసిన స్ఫూర్తితోనే పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మధ్యాహ్నం సమయంలో ఎండలు తీవ్రత అధికంగా ఉందని, బ్రహ్మోత్సవాలకు వచ్చే గ్యాలరీల్లోని భక్తులు ఎండకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చర్యలు

తీసుకోవాలన్నారు. ఎఅడిషనల్ ఈఓ సీహెచ్.వెంకయ్య చౌదరి మాట్లాడుతూ ప్రతి వాహన సేవను కూడా గరుడ సేవ లానే భావించి సేవలు అందించాలన్నారు. రాబోయే రోజుల్లో గ్యాలరీల వద్ద మరిన్ని శాశ్వత మరుగుదొడ్లను నిర్మిస్తామన్నారు. భక్తుల సౌకర్యార్థం మాడ వీధుల్లో మరో వందేళ్లకు సరిపడా మాస్టర్ ప్లాన్ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గరుడ వాహన సేవలో క్యాటరింగ్ విభాగం చాలా బాగా పని చేసిందని అభినందించారు. విజిలెన్స్ సిబ్బంది కూడా పోలీసు వారితో సమన్వయంతో పని చేసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈఓలు శ్రీమతి గౌతమి, వీరబ్రహ్మం, సీవీ%డ%ఎస్వో శ్రీధర్, సిఈ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్వర్ణరథంపై ఊరేగిన దేవదేవుడు

తిరుమల,9అక్టోబర్,మనం ప్రతినిధి: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజైన బుధవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో పయనిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు.

స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వసుఖాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం

స్వర్ణ రథోత్సవంలో టీటీడీ ఈవో జె శ్యామలరావు దంపతులు, అదనపు ఈవో సి సి హెచ్ వెంకయ్య చౌదరి, జెఈవోలు మతి గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హనుమంత, గజవాహనాలపై శ్రీహరి వైభవం

కన్నుల పండువుగా స్నపన తిరుమంజన సేవ

అలరించిన కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీవారిపై భక్తితో సారె సమర్పించిన భక్తులు

తిరుపతి అక్టోబర్ 9 మనం న్యూస్: తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన ఉదయం 7 నుంచి 10 గంటల వరకు హనుమంత వాహనంపైన, రాత్రి 7 నుంచి 10 గంటల వరకు గజవాహనం పైన శ్రీ మలయప్ప స్వామి వారు కొలువుదీరి గ్రామంలోని వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయ ప్రదానం చేశారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం, చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడిగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధున ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి గ్రామంలో దర్శనమివ్వడం భక్తులను ఆనందపరవశులను చేసింది. గురుశిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వవివేచనగావించిన మహనీయుడు. అందుకే వాహ్యవాహకరూపంలో ఈ ఇరువురినీ చూసిన వారికి వేదాలతత్వం ఒనగూరుతుంది.హనుమంతు వాహన సేవకు సారెను చంద్రగిరి మండలంలోని తొండవాడ, శానంబట్ల,పిచ్చినాయుడు పల్లె,ద్వార్ణకంబాల పంచాయతీ ప్రజలు సమర్పించారు. సాయంత్రం 7నుంచి 10గంటల వరకు జరిగే

గజవాహనంపై కొలువుదీరి కదలివచ్చే శ్రీవారిని దర్శించుకుంటే కర్మవిముక్తి కలుగుతుందని పురాణాల ద్వారా తెలుస్తోంది. పద్మావతి అమ్మవారికి సేవలందించే గజరాజులను తన వాహనంగా చేసుకున్న శ్రీపతి, తనను ఆశ్రయించిన వారికి అమ్మవారి అనుగ్రహం కూడా లభిస్తుందని, దీర్ఘకాలం పట్టిపీడిస్తున్న కష్టాలు సైతం దూరం అవుతాయని ఈ వాహన సేవ ద్వారా తెలియజేశారు. మొసలి చేతికి చిక్కిన గజరాజును కాపాడటానికి వైకుంఠం నుంచి ఎవరికీ చెప్పకుండా, ఆయుధాలు ధరించకుండా కదలివచ్చిన శ్రీ మహావిష్ణువు సంసార సాగరంలో చిక్కిన వారు తనను సంపూర్ణ విశ్వాసంతో పిలిస్తే పలుకుతానంటూ తెలియజేయడమే ఈవాహనసేవ పరమార్థమని పండితులు తెలిపారు. రాజులను పట్టాభిషేకాది సమయాలలో గజాలపై ఊరేగిస్తారు. ఒక విశిష్టమైన వ్యక్తిని ఘనంగా సన్మానించాలంటే గజారోహణం చేసే ప్రక్రియ నేటికీ ఉంది. శ్రీ వేంకటేశ్వర స్వామి గజవాహనరూఢుడై తిరగడం భక్తులకు మరపురాని దృశ్యం. కాగా చంద్రగిరి మండలం నుంచి పనపాకం, కల్ రోడ్డుపల్లె,కొంగరవారిపల్లె పంచాయతీలకు చెందిన భక్తులు శ్రీవారిపై భక్తితో సారెను తీసుకువచ్చారు. సారె తెచ్చిన భక్తులను గ్రామ శివార్ల నుంచి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సాదరంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేయించారు. అనంతరం అందరికీ దగ్గరుండి అల్పాహారం వడ్డించి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

కన్నుల పండువుగా స్నపన తిరుమంజనం

హనుమంత వాహన సేవ ముగిసిన తరువాత కల్యాణ మండపంలో జరిగిన స్నపన తిరుమంజనం కన్నులుపండువుగా సాగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచామృతం, గందము, పసుపు, కుంకుమలతో పాటు పంచగవ్య సుంగద భరిత పరిమళాలతో కూడిన ద్రవ్యాలతో అభిషేకించారు. వేద పండితుల మంత్రాలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామ స్మరణల మధ్యన తిరుమంజన సేవ వైభవంగా జరిగింది.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

హనుమంత వాహనం, గజ వాహనాల్లో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. దేవతా మూర్తుల కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు దేవతా మూర్తుల వేషధారణలు ధరించి వాహనం ముందు వెళుతుండగా భక్తులు వారితో కలసి సెల్ఫీలు తీసుకుని భక్తితో నమస్కరించారు.

చదువుల తల్లి సరస్వతి దేవిగా బోయకొండ గంగమ్మ

చౌడేపల్లి అక్టోబర్ 9 మనం న్యూస్: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ బుధవారం చదువుల తల్లి సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు ఆరవ రోజున బుధవారం ఉదయాన్నే వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము సరస్వతి దేవి అలంకారము నిర్వహించారు రాజేశ్వరమ్మ మిద్దింటి శంకర్ నారాయణ, మాజీ ఛైర్మన్, బోయకొండ గంగమ్మ దేవస్థానం

దేవి హనుమాన్ శేట్, రాందేవ్ జ్యూవెల్లర్స్, చౌడేపల్లి పద్మజ మోహన్ బాబు, శబరీష్ ఇండేన్ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్, చౌడేపల్లి సుగుణ వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి ప్రదీప్ కుమార్ రెడ్డి, తిరుపతి జ్యోతి హేమ సుందర్ రెడ్డి, పులిచెర్ల ఇందిరా దేవి ఓం ప్రకాష్, పుంగనూరు రాధా దేవి మహేంద్ర, పుంగనూరు జయలక్ష్మీ రఘునాథ రెడ్డి, పుంగనూరు కాంత లక్ష్మి సూర్య ప్రకాష్, మదనపల్లి గగన్ యాదవ్, నందన్ యాదవ్, స్కందన్ యాదవ్, చార్విక, జాహ్నవిక, కొలింపల్లి మోక్షావతి గోపీనాథ్ యాదవ్ అనంతపురము మాధవి లతా పల్లె రమేశ్, రాయచోటి శివరంజని కిషోర్, చిల్లార పేట వారు, సునీత మునీరాజ, పలమనేరు నాగలక్ష్మి వెంకట్రమణ, పెద్దపంజాణి హాసిని రెడ్డి సాగర్, పుంగనూరు మమతా రాఘవేంద్ర, బెంగళూరు వారు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హోమము, చండీ హోమము నిర్వహించినారు. ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు

బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

చౌడేపల్లి అక్టోబర్ 9 మనం న్యూస్: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన సతీమణి స్వర్ణమ్మ తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలు పట్టు వస్త్రాలు సమర్పించారు వారిని ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం పూర్ణకుంభంతో స్వాగతం పలికి దసరా మహోత్సవాలలో భాగంగా సరస్వతి అలంకారంలో ఉన్న అమ్మవారి దర్శనభాగం కల్పించారు యాగశాలలో వారికి పవిత్ర తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి మెమెంటుతో సత్కరించారు ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప జడ్పీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి రాష్ట్ర దృశ్య కళలు అకాడమీ మాజీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు బోయకొండ మాజీ చైర్మన్లు మిద్దింటి శంకరనారాయణ నాగరాజు రెడ్డి మాజీ ఎంపీపీలు రెడ్డి ప్రకాష్ రుక్మిణమ్మ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి బోయకొండ ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు పవన్ రాయల్ హెచ్ డి ఎస్ మాజీ చైర్మన్ కళ్యాణ్ భరత్ కరణం వారి పల్లి గిరి శ్రీరాములు పుంగనూరు చౌడేపల్లి మండలాలకు చెందిన వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

పేర్నాడు పిహెచ్ సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

వైద్యాధికారి డాక్టర్ ఎస్.రమణయ్య

స్విమ్స్, శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో బుధవారం నుండి పేర్నాడు పిహెచ్ సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభమైనట్టు వైద్యాధికారి డాక్టర్ ఎస్.రమణయ్య తెలిపారు. ఇందులో భాగంగా పిహెచ్ సి పరిధిలోని మన్నేముత్తేరిలో గల మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 40 ఏళ్లు పైబడిన మహిళలందరూ మూడేళ్లకోసారి రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం పేర్నాడు పిహెచ్ సి పరిధిలోని ఎనిమిది విలేజ్ హెల్త్ క్లినిక్ లలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. కాగా, అక్టోబర్ 14న దామా నెల్లూరు, అక్టోబర్ 16న కుదిరి(కేసీఎన్ గుంట)లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తామన్నారు.

కాగా, ఈ శిబిరంలో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ క్యాంపునకు విశేషంగా ప్రజలు విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.హరిత, సర్పంచ్ చిన్నరాజ, స్థానిక నాయకులు పెంచలయ్య, పిహెచ్ ఎన్ నాగమణి, ఎంల్ హెచ్ పి బి.హరిత, ఏఎన్ఎం పి.మునిసుధ, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మోదీజీతోనే హర్యానా రాష్ట్రంలో బీజేపీ హ్యాట్రిక్ ఘన విజయం

కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, అక్టోబర్ 09,మనం న్యూస్.హర్యానాలో బీజేపీ వరసగా మూడోసారి చారిత్రాత్మక ఘన విజయం సాధించడం పట్ల బుధవారం శ్రీకాళహస్తిలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ నేతృత్వంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. స్థానిక బిజెపి కార్యాలయం వద్ద కార్యకర్తలతో కలసి సంబరాలు చేసుకున్నారు. టపాకాయలు కాల్చడం, భారత్ మాతా కీ జై, బీజేపీ జిందాబాద్, నరేంద్ర మోదీ గారి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడంతో కార్యాలయం ఎదురుగా సంబరాలుతో కార్యకర్తలు నూతన ఉత్తేజంతో ఒకరికొక్కరికీ స్వీట్లు పంచుకున్నారు. ఈ సంధ్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ హర్యానా రాష్ట్రంలో ఎగ్జిట్ పోల్ అంచనాలను ధిక్కరిస్తూ బీజేపీ హ్యాట్రిక్ ఘన విజయం సాధించిందన్నారు. దేశ ప్రధాని రాష్ట్రాల అభివృద్ధి, సుపరిపాలన వలన సాధించిన విజయం అన్నారు.కార్యమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, మండల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, అబ్బూరి పుల్లయ్య నాయుడు, కనపర్తి ప్రసాదు, జీవి అమర్నాథ్, పిల్లారి బతినయ్య, కన్నా వెంకటేశ్వర్లు, తిరుపాలు నాయుడు, సుబ్రమణ్యం రాజు, ధర్మయ్య యాదవ్, వేడం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శిలు కెతినేని బాలాజీ నాయుడు, మోదుగుల నాగరాజు, జ్ఞానగారి పోలయ్య, మన్నసముద్రం చెంగల్రాయ రెడ్డి, పుణ్యం దిల్లీ కుమార్, ఎమ్మిడిసెట్టి మోహన్, తానికొండ్ల భరత్ నాయుడు, కటికం చంద్ర శేఖర్, ఏపీ సీడ్స్ యూనియన్ నాయకులు ఎన్ ఈశ్వర్ రెడ్డి, పి. మునెయ్య, నాని, అబ్దుల్లా ఖాన్, తదితులు పాల్గొన్నారు.

చిత్తూరు అటవీప్రాంతంలో 11 ఎర్రచందనం దుంగలు స్వాధీనం : 4గురు అరెస్టు

తిరుపతి ప్రతినిధి,9అక్టోబర్: చిత్తూరు సమీపంలోని సంతపేట అటవీప్రాంతంలో 11 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకోవడంతో పాటు నలుగురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో, డీఎస్పీ జి. బాలిరెడ్డి సూచనలతో ఆర్ఐ (ఆపరేషన్స్) కె. సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐలు కె.సురేష్ బాబు, వై విశ్వనాథ్ ల టీమ్ చిత్తూరు సమీపంలో కూంబింగ్ చేపట్టారు. సంతపేట బీట్ పరిధిలోని కాజూరు వద్ద నలుగురు వ్యక్తులను పట్టుకున్నారు. వీరిని విచారించి వీరి నుంచి 11ఎర్రచందనం దుంగలను, మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులను చిత్తూరు కు చెందిన వారుగా గుర్తించారు. వీరిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించగా, ఎస్ ఐ సీహెచ్ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బొమ్మాయిపల్లి తిమ్మేజ్ పల్లి పొలం పిలుస్తుంది కార్యక్రమం

వ్యవసాయ అధికారి పద్మజ గ్రామంలో రైతులకు అవగాహన.



బంగారుపాళ్యం అక్టోబరు 9 మనం న్యూస్: బంగారుపాలెం మండలం లోని బొమ్మాయిపల్లి. తిమ్మోజి పల్లి గ్రామాలలోబుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమము లో జిల్లా వనరుల కేంద్రం, చిత్తూరు నుండి వ్యవసాయాధికారి పద్మజ మరియు పెరుమాళ్ళపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి శాస్త్రవేత్త నాగమణి హాజరై మామిడి, వేరుశనగ మరియు వరి పంటలలో చీడ పీడల నివారణ, కలుపు మందుల వినియోగం గురించి రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయం లో వాడె ఘన జీవామృతం, ద్రవ జీవామృతం తయారీ విధానాన్ని రైతులకు డెమో చేసి చుపించడమైనది. వ్యవసయాధికారి చిట్టి బాబు వ్యవసాయ శాఖలో అమలౌతున్న వివిధ పథకాల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ విస్తరణ అధికారి సాదరయ్య, %×జ్రా% లు రాజేంద్రనాయుడు, జ్ఞానశేఖర్, శేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు

వీఆర్ఏల సంఘ అధ్యక్షులుగా ఖాదర్ భాషా.

బంగారుపాళ్యం,అక్టోబర్ 9 (మనం న్యూస్):బంగారుపాళ్యం మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులుగా ఎస్.ఖాదర్ భాషా మరియు ప్రధాన కార్యదర్శిగా గోవిందస్వామిలు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో చిత్తూరు జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు కోదండన్ మరియు జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల వీఆర్ఏల కమిటీ ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, కోశాధికారిగా జీవరత్నం, కార్యదర్శిగా నాగరాజు లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు ఖాదర్ భాషా మాట్లాడుతూ వీఆర్ఏల ప్రధాన సమస్యలు జీతాల పెంపుదల మరియు ప్రమోషన్ల గురించి ప్రత్యేక పోరాటం చేయనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో మండలంలోని పంచాయతీల వీఆర్ఏలు పాల్గొన్నారు.

కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా నారాయణ మూర్తి

కుప్పం అక్టోబర్9 మనం న్యూస్: కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్(ఎఫ్. ఎ. సి) గా వి. నారాయణ మూర్తి నియమితులైనారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థుల సహకారంతో కళాశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు.

అర్హులకు పి.ఎం.స్వనిది రుణాలు మంజూరు చేయండి.

కమిషనర్ ఎన్.మౌర్య

వీధి విక్రయిదారులకు పీఎం స్వనిది పథకంలో అందించే రుణాలను అర్హులైన వారికి త్వరితగతిన అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ లెవల్ బ్యాంకర్లతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏ ఏ బ్యాంకుల నుండి ఎంత మందికి రుణాలు మంజూరు చేశారు. ఎందుకు ఆలస్యం అవుతున్నాయనే అంశాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్ని బ్యాంకుల వారికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని అన్నారు. అర్హులైన వారిని అందరినీ గుర్తించాలని మెప్మా అధికారులను ఆదేశించారు. పెండింగ్ ఉన్న డాక్యుమెంట్స్ అన్ని వారంలోపు పూర్తి చేసి బ్యాంకర్లకు అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాధమ్మ, ఎల్. డి.ఎం. విశ్వనాథ రెడ్డి, టి.ఈ లు కృష్ణవేణి, ప్రమీల, సి.ఎం.ఎం. శ్రీరాములు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, మెప్మా సిబ్బంది ఉన్నారు.ం

ఇంటి కోసం వెంకటసుబ్బమ్మ చేస్తున్న పోరాటానికి సిపిఎం మద్ధతు!

సంజయ్ గాంధీ కాలనీలో బి. వెంకట సుబ్బమ్మకు చెందిన సర్వే నెంబరు 12లో ఉన్న ఇంటి స్థలాన్ని కాజేయాలని ఉద్దేశంతో, కొందరు తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అందుకు అధికారులు కూడా సహకరిస్తున్నారని, మా కుటుంబానికి న్యాయం చేయండి అని వంద రోజుల నుండి బి. వెంకటసుబ్బమ్మ కుటుంబం న్యాయం కోసం పోరాటం చేస్తున్న నేపథ్యంలో నేడు సిపిఎం నేతలు వెళ్లి ఆమె పోరాటానికి అండగా ఉంటామని ప్రకటించారు.

ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి టి. సుబ్రమణ్యం మాట్లాడుతూ 50 సంవత్సరాల నుండి బి.వెంకటసుబ్బమ్మ సర్వే నెంబర్ 12 లో నివాసముంటున్నారన్నారు. అన్ని రకాల పన్నులు కూడా చెల్లిస్తున్నారని తెలిపారు. గతంలో ఆమె ఇంటి స్థలాన్ని కాజేయాలని అనేకమంది ప్రయత్నించారని, కోర్టు కూడా ఆమెకు అనుకూలంగా జడ్జిమెంట్ కూడా ఇచ్చారని పేర్కొన్నారు. అయితే ఇప్పుడు సర్వేనెంబర్ 12/1 పేరుతో తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. రెవిన్యూ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. బి.వెంకట సుబ్బమ్మ కుటుంబానికి న్యాయం జరిగే వరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని టి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు ఎస్ జై చంద్ర, జీ .బాలసుబ్రమణ్యం, కే వేణుగోపాల్, పి చిన్న, పి.బుజ్జి, ఆర్ లక్ష్మి, పి మునిరాజా, ఎస్ గురమ్మ, బి సాలమ్మ, చల్లా చిన్న వెంకటయ్య, తంజావూరు మురళి, వాసు, రఘు బాబు, బాదుల్లా , బాధితులు జయరాం రెడ్డి, వెంకట సుబ్బమ్మ , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీవోను సన్మానించిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు

వెదురు కుప్పం: మనం న్యూస్ అక్టోబర్ 9: వెదురు కుప్పం మండలం బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో అమర్నాథ్ ను వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కామసాని పద్మనాభరెడ్డి,ఎంపీపీ నాగరాణి, జడ్పిటిసి సుకుమార్, వైస్ ఎంపీ బట్టి సుబ్రహ్మణ్యం, చిత్తూరు జిల్లా సెక్రెటరీ పేట ధనుంజయ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ రాధిక పురంధర్ రెడ్డి, విజయ్ శేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆళ్ల మదుగు సర్పంచ్ నవనీతమ్మ కుమారుడు దామోదర్ రెడ్డి, అగ్గి చెన్నుపల్లి ఎంపీటీసీ చిన్నబ్బా, హరినాథ్, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం సన్మానం

గజమాలతో సన్మానించిన శాంతిపురం మండల టిడిపి నేతలు

శాంతిపురం మండలం అక్టోబర్ 9 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ గా నియమింపబడ్డ పి ఎస్ మునిరత్నం ను శాంతిపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రియతమ నేత విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు యొక్క ఆశీస్సులతో నాకు ఈ అవకాశం దొరికిందని నా శ్రాయ శక్తుల నారా చంద్రబాబు నాయుడుకు, కుప్పం నియోజకవర్గానికి, తెలుగుదేశం పార్టీ కు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు ఉపయోగంగా ఉండే పనిచేస్తానని ఈ సందర్భంగా పి ఎస్ మునిరత్నం అన్నారు. మండల టిడిపి నాయకులు మాట్లాడుతూ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితం కలిగి మచ్చలేని నాయకుడు మునిరత్నం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తల సంక్షేమ విభాగం కన్వీనర్ డాక్టర్ సురేష్,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, మండల పార్టీ ప్రెసిడెంట్ విశ్వనాథ్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్, మాజీ మండల ప్రెసిడెంట్ సర్పంచ్ క్లస్టర్ ఇంచార్జ్ జనార్దన్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకుల పాల్గొన్నారు.

కొత్త వెంకటాపురంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బంగారుపాళ్యం అక్టోబర్ 9. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తంబుగాని పల్లి పంచాయతీ కొత్త వెంకటాపురం గ్రామంలో, క్వారీ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ప్రభుత్వ వాటర్ ట్యాంక్ నుండి నాగాలమ్మ గుడి వరకు ఐదు లక్షల రూపాయలతో 120 మీటర్లు సిమెంట్ రోడ్డును పూర్తి చేసినట్లు మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా క్వారీ మోహన్ నాయుడు మాట్లాడుతూ, తమ గ్రామం లోని రోడ్లు గతంలో బురదమయంగా ఉండేదని, ఎన్నిసార్లు గత ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోలేదని ప్రస్తుత టిడిపి ప్రభుత్వం ఏర్పడ్డాక తమ గ్రామానికి ఒక కల ఏర్పడిందని, తమ గ్రామ అభివృద్ధి పనులకు సహకరించిన పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ కు, మండల అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు కు తమ కొత్త వెంకటాపురం గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏ ఇ ఇ గోవర్ధన్ కృష్ణ, టిడిపి నాయకులు సుధాకర్ నాయుడు, గోపాల్ నాయుడు, తిరుమల నాయుడు,వరప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ అరెస్టును ఖండించిన ఎమ్మార్పీఎస్ నేతలు

తెలంగాణలో మాదిగల సత్తా ఏంటో చూపిస్తాం

శాంతిపురం మండలం సెప్టెంబర్ 9వ న్యూస్: ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును సమర్థిస్తూ స్వాగతిస్తున్నామని దేశంలోనే మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ చేసిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ ప్రభుత్వం మిగిలిపోతుందని అవసరమైతే ఉద్యోగ నియామకాల్లో కూడా ఎస్సీ వర్గీకరణ అయిన తర్వాత ఉద్యోగ నియామకాల చేపడతామని ప్రకటించి,నేడు అందుకు విరుద్ధంగా డీఎస్సీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి ఎస్సీ వర్గీకరణ అంశంలో మాదిగల గొంతు కోసినందుకు మహాజన నేత మందకృష్ణ మాదిగ బుధవారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగర నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహం పూల మాలవేసి నల్ల జెండాలతో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిస్తే అప్రజా స్వామి కంగా మందకృష్ణ మాదిగ అరెస్టు చేయడాన్ని ఏంఎస్పి నాయకుడు దేవరాజు మాదిగ తీవ్రంగా ఖండిస్తూ రాబోయే రోజుల్లో మాదిగల సత్తా ఏంటో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుచి చూడవలసి వస్తుందని దేశంలో ఎక్కడ పర్యటించిన మాదిగల నిరసనకు గురికాక తప్పదని తక్షణమే అరెస్ట్ చేసిన మందకృష్ణ మాదిగ విడుదల చేయాలని అలా కాని పక్షంలో దేశ మొత్తం మాదిగల కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.



అంబేద్కర్ విగ్రహం వివాదం

స్థానుకుల అభిప్రాయ శేఖరణ

మనం న్యూస్ సదుం అక్టోబర్ 9: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం అమ్మగారిపల్లి పంచాయతీ పరిధిలోని కలకతావారిపల్లి సమీపంలో రోడ్డు ప్రక్కన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని గత కొన్ని నెలల క్రితం స్థానికులు యర్రయ్య శ్రీరాములు గ్రామ ప్రజల సమ్మతితో విగహాన్ని ఏర్పాటు చేశారు కానీ విగ్రహ ప్రారంభోవత్సవానికి అదే స్థానికులు కొంతమంది విగ్రహాన్ని అక్కడనుండి తొలగించాలని కలెక్టర్ కు పిర్యాదు చేయడంతో బుధవారం అధికారుల బృందం విగ్రహం ఏర్పాటు చేసిన సమీపంలో స్థానికుల అభిప్రాయాలను సేకరించారు సమాచారం ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక పంపనున్నట్లు తహసీల్దార్ మారుఫ్ హుసేన్ తెలిపారు ఈకార్యక్రమంలో మాజీ %ఎంజూ% రామచద్రయ్య,%ంఱ% షేక్ షావల్లి, %ఖశీ% యస్ హరిబాబు, దళిత నాయకులు యమల సుదర్శన్, పరామశివమ్, పోతన్న, %తీజ% రమణ,రామచంద్రయ్య, గుండా మనోహర్, చంద్రయ్య, మల్లే పల్లి.శ్రీనివాసులు, శ్యాంకుమార్, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు

కర్లగట్ట చిన్నారి దొడ్డి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

శాంతిపురం అక్టోబర్ 9 మనం న్యూస్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం శాంతిపురం మండల పరిధిలోని కర్లగట్ట,చిన్నారి దొడ్డి గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి జి.అప్పోజి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పంటల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని,పురుగుమందుల వినియోగం తగ్గించాలని సూచించారు.వ్యవసాయ అనుబంధ రంగాలలో తీసుకోవలసిన మెలకువలు,యాజమాన్యం పద్ధతుల గురించి వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మధుసూదన్ రెడ్డి ఉద్యాన శాఖలో వివిధ పంటలు లో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతులు,మరియు ఉద్యాన శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాలను వివరించారు.అనంతరం కర్లగట్ట గ్రామంలో రైతు మునెప్ప క్షేత్రంలోని ఫారం పాండు (నీటిగుంట) ను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఉద్యాన అధికారి వింధ్య,వ్యవసాయ సహాయకులు నరసింహులు, వినయ్ కుమార్, ఉద్యాన సహాయకులు మనోజకుమార్ రైతులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు అండగా సాయి మాతా సేవ ట్రస్ట్

వరద బాధితుల సహాయ రథాన్ని జెండా ఊపి ప్రారంభించిన కార్యక్రమంలో

రాష్ట్ర ఎపి ఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మరియు ఎమ్మెల్సీ

కుప్పం అక్టోబర్ 9 మనం న్యూస్: విజయవాడ పరిసర లో ప్రాంతాలలో వరద తాకిడికి గురైన ప్రాంతాల్లో ని ప్రజలు వరద బాధితులకు సహాయం చేసే సంకల్పంతో కుప్పం సాయి మాతా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గ పరిధిలో పరిధిలో ప్రజలు అన్ని స్కూల్లో కళాశాల విద్యార్థిని విద్యార్థులు యాజమాన్యం సహకారంతో బుదవారంవరద బాధితుల సహాయ రథాన్ని జండా ఊపి రాయలసీమ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆంధ్రప్రదేశ్ ఏ పి ఎస్ఆర్ టి సి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం తదితరులు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలోని వరద బాధితులకు మన కుప్పం ప్రజల సహకారంతో వారికి ఆపన్నహస్తం అందించే దృఢ సంకల్పంతో దాదాపు 250 కుటుంబాలకు సరిపడా బియ్యం పప్పులు బట్టలు దుప్పట్లు మరియు ఇతర వంట సామాగ్రిని ఈరోజు కుప్పం నుండి విజయవాడ పంపించడం జరిగింది. ఈ ఇలాంటి కష్ట పరిస్థితుల్లో సామాజిక బాధ్యతగా కుప్పం సాయి మాత సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సహాయం చేయడం అభినందించవలసిన విషయం అన్నారు కుప్పం ప్రజలు దయతో స్పందించి విజయవాడ వరద బాధితులకు సహాయం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.. వరద బాధిత ప్రాంత ప్రజలకు శుక్రవారం నాడు విజయవాడలో ప్రతి ఒక్క కుటుంబానికి ఒక్కొక్క కిట్టు ను అందజేయడం జరుగుతుంది తెలియజేశారు ఈ కార్యక్రమంలో గాజుల ఖాదర్ భాష, సత్యేంద్ర శేఖర్ ,రాజ్ కుమార్ , డా.వెంకటేష్ డిపో మేనేజర్, జయంతి శివమణి షహీన్ తాజ్ ఎన్ .సి.సి.విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు

ఈరోజు తిరుపతి ప్రెస్ క్లబ్ నందు విలేకర్ల సమావేశంలో

-గొల్ల నరసింహ యాదవ్ గారు

తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మాట్లాడుతూ.... ఎన్డీఏ కూటమి అధికారంలో వచ్చాక పెండింగ్ లో గత ప్రభుత్వం హయాంలో ఉన్న ప్రాజెక్టులు అన్నీ కూడా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ లో ప్రాజెక్టులు ముందుకు సాగేందుకు రూపుదిద్దుకుంటున్నాయి. మా అధినేత ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన అంటేనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి సంకేతాలు తెలుసుకో కరుణాకర్ రెడ్డి! జగన్ రెడ్డి లాగా బాబాయి హత్య కేసులు మాఫీ కోసం, సిబిఐ, ఈడి కేసుల నుండి తప్పించుకునేందుకు జగన్ రెడ్డి ఢిల్లీ పర్యటన చేస్తాడు. కానీ చంద్రబాబు వెనకబడిన ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా చంద్రబాబు తన సొంత పనులు కోసం కాకుండా ఈ రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టుల కోసం ఢిల్లీ పర్యటన చేశారు. నిన్న చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా పోలవరం, భోగాపురం ఎయిర్పోర్ట్, 85 వేల కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ, లక్ష కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు, విశాఖ ఉక్కు ఇంకా తదితర ప్రాజెక్టులు ఈ రాష్ట్రానికి సమకూర్చేందుకు ఢిల్లీ పర్యటన చేశారు అదే గత ప్రభుత్వ హయాంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలుకు పోలవరం పూర్తి చేస్తానని చెప్పి మాట తప్పిందే కాకుండా కేంద్ర నిధులను పక్క దారి పట్టించారు రహదారులు నిర్మాణం కోసం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు అన్నీ కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి సహకరిస్తుందని అదేవిధంగా రెండున్నర ఏండ్ల లోపు 55 వేల కోట్లు విలువగల రహదారుల నిర్మాణం పనులన్నీ కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు అమరావతి అభివృద్ధి కోసం ప్రపంచ బ్యాంకు 15 వేల కోట్లు ఇస్తామని చెప్పారు దీనితో అమరావతిలోని రోడ్లు, భవన నిర్మాణ పనులు ఇంకా ఇంకా కొన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా విశాఖపట్నం రైల్వే జోన్ లోని హల్తేరు డివిజన్ కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది విశాఖ ఉక్కు సమస్యలపై ముఖ్యమంత్రివర్యులు కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారు ఈ విధంగా వంద రోజుల్లో జట్టిల సమస్యలకు పరిష్కారం కనుగొనే మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సహకారంతో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు దూసుకు వెళ్తున్నారు దీన్ని ప్రజలందరూ సమర్థిస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహర్ ఆచారి, కార్యదర్శియశ్వంత్ రెడ్డి, మీడియా కోఆర్డినేటర్ చెంగయ్య, పురుషోత్తం, మురళి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ హెూల్డ్ భూములకు సంబంధించిన సమగ్ర నివేదికలను ఈనెల 10వ తేదీ నాటికి కలెక్టరేట్ కి అందించాలి

జిల్లా జాయింట్ కలెక్టర్

చిత్తూరు అక్టోబర్ 9:జిల్లా లో ఫ్రీ హెూల్డ్ భూములకు సంబంధించిన సమగ్ర నివేదికలను ఈనెల 10వ తేదీ నాటికి కలెక్టరేట్ కి అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి,ఆర్డీఓ లను, తహసీల్దార్ లను ఆదేశించారు..బుధవారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో ఫ్రీ హెూల్డ్ భూములకు సంబంధించిన నివేదికలపై సంబంధిత అంశాలపై జేసీ మండలాల వారీగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు..ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి మాట్లాడుతూ జిల్లాలో ఫ్రీ హెూల్డ్ చేసిన భూములకు సంబంధించిన మండలాల వారీగా సమగ్ర వివరాలను ఈనెల 10వ తేదీలోపు ఆర్డీఓ ల ద్వారా కలెక్టరేట్ కి అందించాలని ఆదేశించారు. సీసీఎల్ఏ ద్వారా ప్రతి మండలానికి అందిన వివరాల మేరకు మొత్తం విస్తీర్ణం, ట్రాన్సెక్షన్స్ డాక్యుమెంట్ వెరిఫికేషన్ తదితరాంశాలన్నింటినీ పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలించి ప్రొఫార్మా-4, 5 లను పూరించి ఎక్సెల్ షీట్ లో అప్లోడ్ చేయాలని కోర్టు కేసులు, డబుల్ ఎంట్రీ లు,పి ఓ టి ఇలా ఎటువంటి రిమార్క్స్ ఉన్న అందులో చూపాలని ఆదేశించారు..ప్రతి మండలం వారీగా ఫ్రీ హోల్డ్ లో ఉన్న భూముల్లో సర్వే నెంబర్లు,అనుభవం లో ఉన్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని నివేదికలను ఇవ్వాలని తహసీల్దార్ లను ఆదేశించారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ బి.పుల్లయ్య, కుప్పం, నగరి, చిత్తూరు ఆర్డీవోలు శ్రీనివాస రాజు,వెంకట్ రెడ్డి శ్రీనివాసులు,తహసీల్దార్ లు పాల్గొన్నారు.

బీజేపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో శ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా హెూమం

లోక కళ్యాణార్థం బీజేపీ కార్యాలయం, తన స్వగృహం నందు దుర్గాదేవి హెూమం

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్ గారు నేతృత్వంలో ఈ రోజు మధ్యాహ్నం తన పార్టీ కార్యాలయం నందు శ్రీ శ్రీ దుర్గ దేవి హెూమం నిర్వహించారు. తదుపరి అందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సంధర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శ్రీ శ్రీ దుర్గా దేవి అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని హెూమాలు, దుర్గా దేవి పూజలు తన స్వగృహంలో, పార్టీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగిందని కోలా ఆనంద్ ఈ సంధర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్, శ్రీ కోలా ఆనంద్ గారు, శ్రీమతి కోలా విశాలాక్షీ, కోలా గోవర్ధన్, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, గరికపాటి రమేష్ బాబు, వేదం కృష్ణయ్య, పిల్లారీ బత్తినయ్య, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎరుపు రిబ్బన్ పెను ప్రమాదం: కోర్ సంస్థ ప్రతినిధి తులసి

చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 9 మనం న్యూస్: ఎయిడ్స్ వంటి సుఖ వ్యాధులను సూచించే ఎరుపు రిబ్బన్ సమాజానికి పెను ప్రమాదమని కోర్ సంస్థ ప్రతినిధి తులసి అన్నారు. బుధవారం ఎర్రవారిపాలెం మండలం, నెరబైలు పంచాయతీలో సుప్రసిద్ధి చెందిన తలకోన పుణ్యక్షేత్రం నందు కోర్ సంస్థ ప్రతినిధులు హెచ్.ఐ.వి ఎయిడ్స్ వంటి సుఖ వ్యాధులపై పర్యాటకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ అసురక్షితమైన లైంగిక విధానాలతోను, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల రక్తాన్ని ఇతరులకు మార్పిడి చేసినా, వారికి వాడిన సిరంజ్ లను ఇంకొకరికి వాడిన ఈ వ్యాధి తప్పకుండా ఇతరులకు సంక్రమిస్తుందన్నారు. ఎయిడ్స్ వ్యాధి కలిగిన వారు క్రమ రహిత జ్వరముతోను, బరువు తగ్గడం, విరేచనాలు వంటి లక్షణాలను కలిగి ఉంటారన్నారు. క్షణికాల ఆవేశానికి గురైన ఎంతోమంది యువత ఎయిడ్స్ వ్యాధి బారిన పడి, తమ జీవితాలను అర్ధాంతరంగా బుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆమె తన బాధను వ్యక్తం చేశారు. లైంగిక యుద్ధ వీరులకు కండోమ్ ఒక రక్షణ కవచం లాంటిదన్నారు. స్త్రీ,పురుషులు లైంగిక సంపర్కంలో కండోమ్లను తప్పనిసరిగా వాడాలన్నారు.సంస్థ ప్రతినిధి విజయలక్ష్మి మాట్లాడుతూ సుఖ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ ఆరోగ్య స్థితిస్థాపకతను గౌరవించేలా రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు. ఎయిడ్స్ వంటి భయంకరమైన సుఖ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త పడాలన్నారు. మలద్వారం ద్వారా జరిగే లైంగిక విధానాలు సుఖ వ్యాధులకు సోపానాలుగా మారుతాయన్నారు. యోని శుభ్రత ను పాటించాలని సూచిస్తూ,సెక్సువల్ ట్రాన్స్మిటెడ్ డిసీజెస్ వంటి సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోకోర్ ప్రతినిధి సరస్వతి,తలకోన ఆలయ సిబ్బంది,వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.

త్రివేండ్రం కార్పొరేషన్ మెరుగైన పురసేవల అధ్యయనంలో నెల్లూరు కమిషనర్

నెల్లూరు మనం న్యూస్ (కార్పొరేషన్): దేశంలోని ఇతర రాష్ట్రాల్లో సమర్ధవంతంగా నిర్వహిస్తున్న మెరుగైన పురపాలక సేవలను అధ్యయనం చేసి నివేదిక అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషనర్ల బృందంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఎమ్. సూర్యతేజ పాల్గొన్నారు. "బెస్ట్ ప్రాక్టీసెస్ ఆధర్ స్టేట్స్" కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి జరుగుతున్న ఈ అధ్యయన బృందంలో సభ్యునిగా ఆయన బుధవారం నాడు కేరళ రాష్ట్రము లోని త్రివేంద్రం కార్పొరేషన్ సందర్శించారు. అందులో భాగంగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సందర్శించారు.అనంతరం పారిశుధ్య సిబ్బందితో పాటు చెత్త సేకరణ అనంతరం వ్యర్థాల సేకరణ, తరలింపు, వేరుచేయుట, కొంపోస్ట్ యార్డ్ నిర్వహణ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు .త్రివేంద్రం కార్పొరేషన్ వారు వినియోగించుచున్న తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైను కాలువలు, మరుగుదొడ్లు, మరియు ఇతర మౌళిక సదుపాయాలు, పౌరసేవల నిర్వహణలతో పాటు పన్నుల వసూళ్ళ విధానాలను అధ్యయనం చేసి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నారు.

పూజా కార్యక్రమాల్లో జనసేనా ఇంఛార్జి అలహారి సుధాకర్





కావలి, మనం న్యూస్, అక్టోబరు 09: దసరా నవరాత్రి ఉత్సవాలలో జనసేన నాయకులతో కలిసి సాయిబాబా గుడిలో హెూమము, పూజలో నియోజకవర్గం ఇన్చార్జి అళహరి సుధాకర్ పాల్గొన్నారు. బుధవారం జనసేన పార్టీ కావలి నియోజకవర్గం తరుపున కావలి పట్టణములో జరిగిన దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వాయునందన ప్రెస్ రోడ్ లోని సాయిబాబా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానము మేరకు పూజా కార్యక్రమాల్లో అళహరి సుధాకర్ పాల్గొన్నారు. నాయకులు పొబ్బా సాయి విఠల్, మస్తాన్, సాదు శ్రీధర్, బాలు, మండా శ్రీను, అగస్టిన్, ఈశ్వర్, నాని తదితర నాయకులు మరియు వీర మహిళలు పాల్గొని ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదము స్వీకరించారు. తదుపర్ని కమిటీ సభ్యులు అళహరి సుధాకర్ ని శాలువాతో సత్కరించారు.

గజవాహన సేవలో కళాకారుల కళానీరాజనం

తిరుమల,9అక్టోబర్,మనం ప్రతినిధి: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో 6వ రోజు బుధవారం రాత్రి జరిగిన గజవాహన సేవలో టీటీడీ హిందూ ధర్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 16 బృందాలు, 408 మంది కళాకారులు పాల్గొని స్వామివారికి కళానీరాజనం సమర్పించారు.ఇందులో భాగంగా తిరుపతి శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల విద్యార్థులచే భరతనాట్యం, శ్రీకాకుళంకు చెందిన టి.నీరజ కుమారి, కర్నాటకకు చెందిన జ్యోతి హెగ్డే బృందం, విశాఖపట్నంకు చెందిన మౌనిక బృందాలు ప్రదర్శించిన శ్రీకృష్ణ లీలలు ఘట్టం, భాగవతంలోని దశమ స్కంధము స్ఫురణకు తెచ్చింది. తిరుపతికి చెందిన డా. లీల బృందం ప్రదర్శించిన గజేంద్ర మోక్షము ఘట్టం నయనానందకరంగా సాగింది.హైదరాబాదుకు చెందిన జానకి బృందం ప్రదర్శించిన కైకొట్టికేలి అనే కళా రూపం, శాంతిదుర్గా ప్రదర్శించిన బృందావనం, హైదరాబాదుకు చెందిన అల్లం జంపన్నప్రదర్శించిన జూమర్ నృత్యం, మణిపురికి చెందిన రవిబొయిదా ప్రదర్శించిన రసలీల, కర్నాటకకు చెందిన అస్త ప్రదర్శించిన కర్నాటక నృత్యం, గుజరాత్ కు చెందిన పార్థసారథి బృందం ప్రదర్శించిన గుజరాతీ నృత్యం భక్తులను ఆకట్టుకున్నాయి.రాజమండ్రికి చెందిన సునితలక్ష్మీ , విజయవాడకు చెందిన వి.వనజ బృందం, విజయవాడకు చెందిన వైజయంతి మాల,

తిరుమలకు చెందిన డి.శ్రీనివాసులు బృందాలు ప్రదర్శించిన కోలాటం తీరు రసజ్ఞత కనబరిచింది.